క్లుప్తంగా

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు


నగదు అందజేస్తున్న సరోజిని

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో చదువుల్లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు గ్రామానికి చెందిన మాడపాటి సరోజిని నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. గురువారం జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సరోజిని 60 మంది విద్యార్థులకు రూ.2 వేల చొప్పున నగదు అందజేశారు. దివ్యాంగులకు, సింగిల్ పేరెంట్ ఉన్నవారికి ఆర్థికసాయం చేశారు. సరోజిని సేవలు అభినందనీయమని ఎంపీడీఓ సురేందర్, హెచ్ఎంలు జీవీఎస్‌రాజు, దండెం సత్యనారాయణరెడ్డి ప్రశంసించారు. జమలాపురపు గోపాలకిషన్ రావు, చీదెళ్ల శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

బీమా నగదు అందజేత

తల్లాడ: మండలంలోని రామానుజవరం గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో మూడు పాడి గేదెలు మృతిచెందగా మంజూరైన రూ.1.20 లక్షల బీమా చెక్కును ట్రాన్స్‌కో ఏడీఈ సతీష్ గురువారం రైతు యన్నం శ్రీనివాసరెడ్డికి ఏడీఈ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ... రైతులు పశువులకు బీమా చేయించుకుంటే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే నష్ట పరిహారం అందుతుందన్నారు.

నేడు గ్రామసభలు

కారేపల్లి: భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పేసా, అటవీ చట్టాలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు సింగరేణి ఎంపీడీఓ సురేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా పంచాయతీ కార్యాలయాల్లో జరిగే గ్రామ సభలకు ప్రజలు పాల్గొనాలని పేర్కొన్నారు.

గ్రంథాలయాలతో విజ్ఞానం

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్లలో గల గిరిజన సంక్షేమ బాలికల గురుకుల డిగ్రీ కళాశాలలో గురువారం గ్రంథాలయ వారోత్సవాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.శ్రావణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రంథాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. అనంతరం బాలికలకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ నవ్య, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ ఐశ్వర్య, లైబ్రేరియన్లు మమత, రాజరాజేశ్వరి పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న మిత్రులు

బోనకల్: మండలంలోని చిరునోములకు చెందిన వేమా గురుమూర్తి ఇటీవల మృతిచెందగా గురుమూర్తితో చదువుకున్న మిత్రులు బాధిత కుటుంబానికి గురువారం రూ.23,500 ఆర్థిక సాయం అందజేశారు. తెల్లబోయిన సుమన్, చాపలమడుగు కోటేశ్వరరావు, దాసు, గరిపాకుల చంద్రశేఖర్, జ్యోతి ఉన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ముదిగొండ: రైతులు తమ పొలాల వద్ద విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ మేకపోతుల శ్రీనివాస్ అన్నారు. మండలపరిధిలోని సువర్ణాపురంలో పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులపలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, లింగయ్య, రమేష్, అప్పారావు, నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి



బహుమతులు అందజేస్తున్న ఎస్సై రఘు

సత్తుపల్లి: పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్సై రఘు అన్నారు. పట్టణంలోని శ్రీ నారాయణ కళాశాలలో గురువారం జేఈఈ మెయిన్స్, నీట్, ఎంసెట్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. చైర్మన్ ఎస్‌సీహెచ్ రామకృష్ణమాచార్యులు, కరస్పాండెంట్ వనమారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సి పాల్ రాధాకృష్ణ, అధ్యాపకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్, నవకుమార్, నరేంద్ర, మోహన్‌రావు ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

బాలల దినోత్సవం వేడుకలు గురువారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు. పలు పాఠశాలల్లో విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి మిత్రులకు పాఠాలు బోధించారు. పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు పలు వేషధారణలో ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: భరత్ విద్యాసంస్థలో జాతీయ నాయకుల వేషధారణల్లో విద్యార్థులు


వైరా: మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో..


సత్తుపల్లిటౌన్: విద్యార్థులతో ఎమ్మెల్యే రాగమయి


సత్తుపల్లిరూరల్: గంగారం ప్రభుత్వ పాఠశాలలో డిక్షనరీలు అందజేత..


చింతకాని: శ్రీ ఆదర్శ విద్యాలయంలో..


బోనకల్‌లో..


ఎర్రుపాలెం: స్వయంపాలనలో విద్యార్థులు..


కారేపల్లి: రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో..


కొణిజర్ల: పెద్దగోపతిలో..


పెనుబల్లిలో..


ఏన్కూరులో..


వైరారూరల్: పాఠం బోధిస్తున్న చిన్నారి


తల్లాడ: బాలభారతి విద్యాలయంలో వివిధ వేషధారణలో చిన్నారులు

ఆరుగ్యారంటీలు అమలు చేయకుంటే ఉద్యమాలే


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

వైరారూరల్: ఆరుగ్యారంటీలు అమలుచేయకపోతే ఉద్యమాలు చేస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. మండలంలోని లింగన్నపాలెం గ్రామంలో గురువారం కిలారు శ్రీనివాసరావు, మాగంటి తిరుమలరావుల అధ్యక్షతన నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సీజన్‌లో రెండు పంటలకు రైతుభరోసా తక్షణమే విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వ విధివిధానాలతో దేశం ప్రపంచ ఆకలి సూచికలో అట్టడుగు స్థాయిలో ఉందని విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, భూక్యా వీరభద్రం, నాయకులు చిత్తలచెరువు కోటేశ్వరరావు, మాదినేని రమేష్, మెరుగు సత్యనారాయణ, పారుపల్లి ఝాన్సీ, దొండపాటి నాగేశ్వరరావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, కిలారు సురేందర్, బొంతు సమత, మేరుగు రమణ, మాగంటి సుందరమ్మ, పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాపయ్య పాల్గొన్నారు.

పోలీసులకు మధుమేహ పరీక్షలు

కొణిజర్ల: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని తనికెళ్లలో గల గ్రేస్ జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో పోలీస్ సిబ్బంది మధుమేహ (షుగర్) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ విక్టోరియా మారినేని, డాక్టర్ పెద్దమళ్ల సురేందర్ నేతృత్వంలో సిబ్బంది పోలీసులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఎస్సై గుగులోత్ సూరజ్, ఏఎస్‌ఐ బేగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

కారేపల్లి: పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని కోరుతూ సింగరేణి మండల గ్రామ పంచాయతీ వర్కర్లు గురువారం ఖమ్మంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ వేతనాలు విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జీపీ వర్కర్లు షేక్ హుస్సేన్, బోళ్ల కొమరయ్య, ఆదెర్ల గౌతమ్, సూక్యా, బ్రహ్మం పాల్గొన్నారు.

బాబా ఆలయాల్లో పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో గురువారం పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా భక్తులు భజనలు చేస్తూ సాయి గీతాలను ఆలపించారు. మండల కేంద్రంలోని ఆలయంలో అన్నదానం చేశారు.

బ్యాగ్‌లు, పుస్తకాల పంపిణీ

ముదిగొండ: మండలపరిధిలోని పమ్మి ప్రాథమిక పాఠశాలలో కందుల అప్పారావు జ్ఞాపకార్థం గురువారం విద్యార్థులకు బ్యాగ్స్, పుస్తకాలు, బూట్లు, స్టేషనరీ సామగ్రిని ఎంఈఓ రమణయ్య అందజేశారు. చిరుమర్రి కాంప్లెక్స్ హెచ్ఎం ప్రసాద్, హెచ్ఎం పి.సురేష్, ఉపాధ్యాయులు షర్మిల, రమణారెడ్డి, నాగలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరణ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

మధిర: మండలంలోని అన్ని గ్రామాల్లో ఈనెల 21వ అఖిలభారత పశుగణన నమోదు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను స్థానిక తహసీల్‌లో గురువారం తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పందరి బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పందరి బాబు మాట్లాడుతూ... మూగజీవుల వివరాలు యజమానులు ఎన్యూమరేటర్ల వద్ద నమోదు చేయించుకోవాలన్నారు. మండల పశు వైద్యాధికారి కృష్ణారెడ్డి, మాటూరుపేట, ఇల్లూరు లైవ్ స్టాక్ ఆఫీసర్లు రఫీ అహ్మద్, లక్ష్మణరావు, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

వైరారూరల్: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని తహసీల్దార్ కేవీ.శ్రీనివాస్, ఏఓ మయూన్ మంజుఖాన్ సూచించారు. మండలంలోని దాచాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కొనుగోలు రిజిస్టర్, స్టార్ రిజిస్టార్లతో పాటు ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. ఏఈఓ సైదులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


తేమశాతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఆర్డీఓ పర్యటన


కొనుగోలు కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

తల్లాడ: మండలంలో పలు గ్రామాల్లో కల్లూరు ఆర్డీఓ రాజేదర్ గౌడ్ గురువారం పర్యటించారు. స్థానిక తహసీల్‌లో అన్నారుగూడెం గ్రామానికి చెందిన భూమి వివాదంపై విచారణ చేశారు. అనంతరం సీసీఐ కేంద్రాన్ని పరిశీలించారు. రేజర్ల, తెలగవరం, నూతనకల్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, ఎన్టీఆర్ నగర్‌లో ఇంటింటి సర్వేను పరిశీలించారు.

నాణ్యత పాటించాలి


ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం కిష్టారం ఓసీలో గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలను పీఓ ఎంవి.నర్సింహారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ... ఏ సంస్థకైనా పురోగాభివృద్ధికి ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు నాణ్యతపై ఆధారపడి ఉంటుందని, ఉద్యోగులంతా నాణ్యత పాటించాలని కోరారు. ఉద్యోగులతో నాణ్యతాధికారి ఫజల్ ప్రతిజ్ఞ చేయించారు. ఇన్‌చార్జ్ మేనేజర్ బాబు, ఇంజనీర్ వీరప్రసాద్, రక్షణ అధికారి గోపికిషోర్, ప్రతినిధులు భరణి, అఫ్రోజ్, సంక్షేమ అధికారి విజయ్‌సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.

దళారులకు అడ్డాగా సీసీఐ కేంద్రాలు

తల్లాడ: తల్లాడ సీసీఐ కేంద్రం ప్రారంభించి 15 రోజులవుతున్నా నిబంధనల పేరుతో పత్తి కొనుగోళ్లు జరగడం లేదని, దళారులకు అడ్డాగా సీసీఐ మారిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ అన్నారు. తల్లాడలో గురువారం దొడ్డా కృష్ణయ్య భవనంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడగా నాయకులు తాతా భాస్కర్‌రావు, శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, అయినాల రామలింగేశ్వర్‌రావు, పులి కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్ పాల్గొన్నారు.

నేడు 'కార్తీక' దీపోత్సవం..

● ముస్తాబైన శివాలయాలు..


తల్లాడలోని శివాలయం

తల్లాడ: కార్తీకమాసంలో పవిత్రమైన రోజు పౌర్ణమి. ఆరోజు భక్తులు ఉపవాసాలుండి శివాలయాల్లో దీపాలు వెలిగిస్తారు. శివుడికి అత్యంత ఇష్టమైన నవరసాలు, పంచామృతాలతో అభిషేకం చేస్తారు. శుక్రవారం కార్తీక పౌర్ణమి రావడంతో కార్తీక దీపోత్సవానికి శివాలయాలను ముస్తాబు చేస్తున్నారు. తల్లాడలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం, నూతనకల్, అంజనాపురం, నూకలంపాడు గ్రామాల్లోని శివాలయాలను కమిటీ సభ్యులు వేడుకలకు సిద్ధం చేశారు.

365 ఒత్తులు వెలిగించటం ప్రత్యేకత..

కార్తీక పౌర్ణమి రోజు 365 ఒత్తులు వెలిగిస్తే ఏడాదంతా ఆ స్వామి వారికి దీపారాధన చేసినట్లేనని పండితులు చెబుతున్నారు. అందుకే ప్రతీ రోజు వీలు పడని వారు ఏడాది మొత్తం ఒకే రోజులో 365 ఒత్తులు వెలిగిస్తారు. ఇందు కోసం ఆలయాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంతేకాక పౌర్ణమి రోజు అభిషేక పూజల్లో పాల్గొంటే పాపాలన్నీ తొలగిపోతాయని అర్చకులు చెబుతున్నారు. అభిషేకం అనంతరం శివుడిని నందీశ్వరుడి మీదుగా చూస్తే మరింత పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.

నేడు లక్ష దీపోత్సవం

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు శ్రీ విశ్వ ధర్మక్షేత్రం అన్నపూర్ణసహిత మోక్ష రుద్రేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం కార్తీక దీపోత్సవం సందర్భంగా లక్షదీపోత్సవం, జ్వాలాతోరణం నిర్వహించబడతాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు. రాత్రి 8 గంటలకు కల్యాణ మహోత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

కార్తీకమాసం ఎంతో ప్రత్యేకం



కార్తీక మాసం శివకేశవులకు ఎంతో ప్రియమైంది. దీపం పరబ్రహ్మ స్వరూపం కాబట్టి కార్తీక పౌర్ణమి రోజు దీపం వెలిగించిన సకల దేవతల అనుగ్రహం లభిస్తుంది. కార్తీక మాసం ఎంతో పవిత్రమైన మాసం. చెడు చీకట్లు తొలగిపోయి వెలుగులు ప్రసాదించే మాసం.

– కంచెల సతీష్ శర్మ, అర్చకులు, తల్లాడ

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి


సత్తుపల్లిటౌన్: చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి


మధిరలో..

సత్తుపల్లిటౌన్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి క్లీన్ సత్తుపల్లిగా తీర్చిదిద్దటంలో భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కోరారు. పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో 'నేను–నా సత్తుపల్లి' కార్యక్రమంలో భాగంగా గురువారం రాజీవ్‌నగర్‌లో ఇంటింటికి తడి, పొడి చెత్తబుట్టల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు, ఎండి.కమల్‌పాషా, కౌన్సిలర్లు మహ్మద్ అనీషా, దూదిపాల రాంబాబు, మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, గాదె చెన్నారావు, గఫార్, జీవన్ పాల్గొన్నారు.

మధిర: 'నేను నా మధిర' క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత చెత్త సేకరణకు డబ్బాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్లు మల్లాది వాసు, మునుగోటి వెంకటేశ్వరరావు, నాయకులు మిరియాల రమణ గుప్తా, కిషోర్, విజయ్, రంగా శ్రీనివాసరావు, హనుమంతరావు, రమేష్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రంలో ఏడీఏ తనిఖీ

ముదిగొండ: మండలంలోని న్యూలక్ష్మీపురం వద్ద మిల్లులో సీసీఐ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మధిర ఏడీఏ విజయచంద్ర గురువారం తనిఖీ చేశారు. తేమ శాతం ఆధారంగా రైతులకు మద్దతు ధర కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు కూడా సరైన పత్తిని ఆరబెట్టి తీసుకురావాలని తెలిపారు. అనంతరం కమలాపురంలోని ఎరువులు దుకాణంలో ఏడీఏ తనిఖీ చేశారు. ఏఓ వేణు, సిబ్బంది పాల్గొన్నారు.


పత్తి తేమశాతాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ

తూర్పారా పట్టిన ధాన్యాన్నే మిల్లర్లకు అప్పగించాలి


సమావేశానికి హాజరైన అధికారులు, మిల్లర్లు

కల్లూరురూరల్: కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని తప్పనిసరిగా తూర్పారాపట్టిన తర్వాతనే కాంటావేసి మిల్లర్లకు అప్పగించాలని తహసీల్దార్ పులి సాంబశివుడు స్పష్టం చేశారు. స్థానిక తహసీల్‌లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తూర్పారా పట్టిన తర్వాత ఏఈఓలు సర్టిపై టోకెన్ ఇస్తారని ఆపై కాంటా వేసి ప్రభుత్వం నిర్దేశించిన మిల్లర్లకు ధాన్యాన్ని అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సత్తుపల్లి ఏడీఏ శ్రీనివాసరెడ్డి, కల్లూరు వ్యవసాయ శాఖ అధికారిణి ఎం.రూప, ఎంపీడీఓ చంద్రశేఖర్, మిల్లర్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

సత్తుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానికప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యాన గురువారం సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, హెచ్ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్మానం

ఎర్రుపాలెం: మధిర పట్టణానికి చెందిన జాతీయ స్థాయి అవార్డు గ్రహీత స్విమ్మర్ యలమంద రావును గురువారం మండలకేంద్రంలో స్థానిక నవతరం సంఘం సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. జాతీయస్థాయిలో స్విమ్మింగ్ పోటీల్లో యలమందరావు ప్రతిభ చూపి అవార్డులు గెలుచుకోవడం అభినందనీయమని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటా లోకేశ్వరరావు, మేకల రమేష్ అన్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడు దోమందుల సామేలు, ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, సభ్యులు సగ్గుర్తి ముత్యాలరావు, వేల్పుల మెహంత్‌బాబు, ఏడుకొండలు, మోహన్ రావు, తదితరులున్నారు.

సహకార వారోత్సవాలు


ఎర్రుపాలెం సొసైటీ కార్యాలయంలో..

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి రామిశెట్టి ఏసుబాబు, సిబ్బంది మురళి, కోటేశ్వరరావు ఉన్నారు.

కారేపల్లి: కారేపల్లి విశాల సహకార పరపతి సంఘంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య సహకార జెండాను ఎగురవేసి మాట్లాడారు. సొసైటీ కార్యదర్శి బొల్లు హన్మంతరావు, సొసైటీ డైరెక్టర్లు బాణోతు హీరాలాల్, డేగల ఉపేందర్‌యాదవ్, రైతులు పాల్గొన్నారు.

ముదిగొండ: ముదిగొండలోని సహకార సొసైటీ భవనంలో సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి సహకార జెండాను ఆవిష్కరించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సొసైటీ ఉపాధ్యక్షుడు బట్టు పురుషోత్తం, డైరెక్టర్ వనం ప్రదీప్తబాబు, రాయల శ్రీనివాసరావు, సీఈఓ వెంకటరత్నం సిబ్బంది పాల్గొన్నారు.


కారేపల్లిలో..


ముదిగొండలో..